నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఆదివారం, జనవరి 19 2025 పేజీలు 8
గుంటూరు
పల్నాడు

# స్వచ్ఛత, శుభ్రత ప్రజల జీవన విధానం కావాలి..



- పారిశుధ్ధ్య పై ప్రజల్లోనూ చైతన్యం రావాలి
- ప్రతి ఇంటి నుంచీ చెత్త రహిత సమాజం ఆలోచన పుట్టాలి
- ప్రతి నెలా మూడో శనివారం 'స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్' పక్కాగా నిర్వహించాలి
- నంబూరులో చేపట్టిన 'స్వచ్ఛ ఆంధ్రా - స్వచ్ఛ దివస్' పాల్గొన్న, డిప్యూటీ సీఎం పవన్





గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

**'స్వచ్ఛత అనేది ప్రజల జీవన విధానంలో భాగం కావాలి. శుభ్రత అనేది ప్రజల ఆలోచనకు ప్రతిరూపం కావాలి. కేవలం పారిశుధ్ధ్య కార్మికులకో, క్లాప్ మిత్రలకో మాత్రమే బాధ్యత ఉంది అనుకోవద్దు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, స్వచ్ఛతను కాపాడటం అనేది మన అందరి బాధ్యత' అని ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ అన్నారు.**

స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం, నంబురూ గ్రామంలో శనివారం నిర్వహించిన స్వచ్ఛత కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఆయనతో పాటు రాష్ట్ర పౌర సరఫరాలశాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్, పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర పాల్గొన్నారు. పంచాయతీల పరిధిలో చేస్తున్న స్వచ్ఛత కార్యక్రమాలు, డంపింగ్ యార్డులు, చెత్తను వేరు చేసే క్రమం వంటి విషయాలను స్వయంగా పంచాయతీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం చెత్తను సేకరిస్తున్న విధానాన్ని పవన్ కళ్యాణ్ పరిశీలించారు. పారిశుధ్ధ్య సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అధికారులతో కలిసి మొక్కలను నాటారు. చెత్త ట్రాక్టరును స్వయంగా పవన్ నడిపి, స్వచ్ఛతలో తాను కూడా భాగమనే సందేశాన్ని నింపారు. ఈ సందర్భంగా విలేకరులతో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ "2047 వికసిత్ భారత్ లో స్వచ్ఛత అనేది ప్రధానం. కరోనా సమయంలో పారిశుధ్ధ్య నిర్వహణకు, స్వచ్ఛతకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చాం. ఈ విషయంలో క్రమశిక్షణ అందరిలో మళ్లీ రావాలి. స్వచ్ఛత, పరిశుభ్రత అనేది మనందరి జీవితంలో ఓ భాగం అనే దాన్ని గుర్తుంచుకోవాలి. భవిష్యత్తులో చెత్త కనిపించని భారతదేశం

మిగతా 3 లో...

## క్రీడా ప్రాంగణంలో ఆధునిక వసతుల కల్పన

- కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని వెల్లడి
- వసతులకు ప్రారంభం

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

'జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపీ గరీయసి' అని సినిమాల ద్వారా చెప్పిన అన్న నందమూరి తారక రామారావు మాట ఈ కార్యక్రమానికి సరిగా సరిపోతుంది. అన్న నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఆయనను ఒకసారి స్మరించుకుందాం అని కేంద్ర కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. శనివారం నందివెలుగులో జరిగిన ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

**పేదవాడిని ప్రపంచానికి పరిచయం చేసేది చదువు..**

విధి రాత ఎలా ఉన్నా విజ్ఞానవంతులుగా, వికాసవంతులుగా విద్యార్థులను తీర్చిదిద్దేది విద్యాలయం పరీక్షలు అంటే భయపడేవాడికి ప్రపంచమేధావులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులు ఇలాంటి శక్తినంతటిని ఒక చోటకు చేర్చి నిలిచే పాఠశాలను అభివృద్ధి చేయాలనే ఆలోచనతో ముందుకు వెళ్లగలిగేది విద్యార్థి. అని చెప్పారు. "మేము సైతం" ద్వారా ఒక బృందంగా ఏర్పడి నూతన భవనాలను

మిగతా 3 లో...



## బస్ షెల్టర్ ప్రారంభించిన ఎమ్మెల్యే యరపతినేని



**పిడుగురాళ్ళ, మేజర్ న్యూస్ :**

పిడుగురాళ్ళ పట్టణంలోని గుంటూరు బస్టాండ్ వద్ద తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, జెడ్పీటిసి జంగా వెంకట కోటయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ వున్నం నాగ మల్లిఖార్జున రావు, పూలమాలలు వేసి ఎన్టీఆర్ కు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్వర్గీయ దాచినేని ఆంజనేయులు మాస్టారు జ్ఞాపకార్థం నిర్మించిన బస్ షెల్టరును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ళ పట్టణ, మండల, రాష్ట్ర, పార్లమెంట్, నియోజకవర్గ, గ్రామ, వార్డుల్లో వివిధ స్థాయిల్లో వున్న కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, అభిమానులు పాల్గొన్నారు.

## నందమూరి తారక రామారావుకు ఘనంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే యరపతినేని



**పిడుగురాళ్ళ మేజర్ న్యూస్ :**

పిడుగురాళ్ళ పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, పిడుగురాళ్ళ జెడ్పీటిసి జంగా వెంకట కోటయ్య, పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ వున్నం నాగ మల్లిఖార్జునరావు తదితరులు పూలమాలలు వేసి ఆ మహనీయునికి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ళ పట్టణ, మండల, రాష్ట్ర, పార్లమెంట్, నియోజకవర్గ, గ్రామ, వార్డుల్లో వివిధ స్థాయిల్లో వున్న కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, అభిమానులు పాల్గొన్నారు.

## దుగ్గిరాలలో మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



**దుగ్గిరాల, మేజర్ న్యూస్**

దుగ్గిరాల గ్రామంలో శని వారం మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి మండల నాయకులు. పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి ప్రసంగించారు. స్థానిక శివాలయం సెంటర్, జంపాల కాంప్లెక్స్ , రైలుపేట లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు దుగ్గిరాల దేశం పార్టీ అధ్యక్షురాలు కేసం. నేని శ్రీ అనిత, గూడూరు వెంకటరావు , వెని గళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్, జంపాల సుబ్బారావు, వల్లూరు నరసింహారావు ,గద్దే వాసు తదితర నాయకులు పూలమాల లువేసి నివాళులర్పించి మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మగౌరాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన ఘనత ఎన్టీఆర్ కి దక్కుతుందన్నారు. రాజకీయాల్లోకి వచ్చిన కొద్ది కాలంలోనే తెలుగుదేశం పార్టీని స్థాపించి అధికారంలోకి వచ్చి పేద ప్రజల కోసం కృషి చేసిన మహనీయుడు అని అన్నారు. తెలుగు ప్రజల సంక్షేమం అభి . వృద్ధి కోసం ఎన్టీఆర్ స్ఫూర్తితో మనమందరం అహర్నిశలు పనిచేద్దామని. కితాబు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అశోక్, మహేష్, చిరంజీవి ,హర్ష ,గరిక శీను ఎద్దు ప్రసాద్, బాబు ఖాన్, కరిముల్లా, యేమి నేను కోటేశ్వరరావు,కాబోతు దేవదాసు, కే.మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు .మండలంలోని పలు గ్రామాల్లో దేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## ప్రైడ్ ఆఫ్ మంగళగిరి లైవ్ మ్యూజిక్ కార్యక్రమానికి సిద్ధం ఔతున్న గ్రౌండ్

ముమ్మరంగా కొనసాగుతున్న పనులు



**మంగళగిరి టౌన్, మేజర్ న్యూస్:**

రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవం సందర్భంగా ఈనెల 23వ తేదీన మంగళగిరి ఎన్నారై ఆసుపత్రి ఎదుట నిర్వహించతలపెట్టిన ప్రైడ్ ఆఫ్ మంగళగిరి లైవ్ మ్యూజిక్ కార్యక్రమానికి చకచకా ఏర్పాట్లు చేస్తు న్నారు. సుమారు 10 ఎకరాల ఖాళీ స్థలంలో లైవ్ మ్యూజిక్ కార్యక్రమం నిర్వహించను న్నారు. ఖాళీ స్థలంలో పెరిగిన కంప చెట్లను మూడు జేసీబీల సహాయంతో తొలగిస్తున్నారు. టీడీపీ నాయకులు ఆవలరవికిరణ్, ఈపూరి రవి కంపచెట్ల పనులను పర్యవేక్షిస్తు న్నారు. కార్యక్రమానికి వేలాది మంది సంగీత ప్రేమికులు, టీడీపీ కార్యకర్తలు, యువత తరలిరానున్న నేపథ్యంలో ఎటు వంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి

-ఎన్టీఆర్ కు టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఘన నివాళి

- నివాళులర్పించిన మంత్రులు, నాయకులు, కార్యకర్తలు

-రక్తదానం చేసిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు



**మంగళగిరి, మేజర్ న్యూస్:**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, మాజీ ముఖ్యమంత్రి, పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి వేడుకలను టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి మంత్రులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి మంత్రులు, నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. సంక్షేమం అనే పదం పుట్టింది ఎన్టీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాతేనని తెలిపారు. రూ.2కే కిలోబియ్యం ఇచ్చి పేదవాడి ఆకలి తీర్చిన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. ఇళ్లు లేని పేదవారికి పక్కా ఇళ్లు, పేద రైతులకు ఉచిత కరెంటు అందించిన ఘనత ఎన్టీఆర్ దే అన్నారు. నిజాంపాలన కాలంలో "పటేల్ పట్వారీ" వ్యవస్థను రద్దు పేదలకు మేలు చేశారు. ప్రజలకు పరిపాలన అందుబాటులో ఉంచేందుకు మాండలిక వ్యవస్థను తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్‌ది. వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. ప్రపంచంలో ఏ మూలాన ఉన్న తెలుగువారికైనా 'అన్న' అనే పదం వినబడితే చాలు స్వర్గీయ నందమూరి తారక రామారావు స్ఫురణకు వస్తారని. పేదవాడికి పట్టెడు అన్నం పెట్టిన మహనీయుడు ఎన్టీఆర్ అన్నారు. తెలుగు సినీరంగంలో అగ్రశ్రేణి నటుడుగా.. దర్శకునిగా.. నిర్మాతగా ప్రజా హృదయాలను గెలుచుకున్న ఎన్టీఆర్ రాజకీయాలలోను రాజీలేని తనదైన ముద్ర వేశారని కొనియాడారు. భౌతికంగా మనకు దూరమైనా.. తెలుగుజాతి గుండెల్లో చిరంజీవిగా కొలువయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, ఎమ్మెల్సీలు అశోక్ బాబు, దువ్వారపు రామారావు, వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసులురెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఎఎస్ రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి, మాజీ ఎమ్మెల్సీ రుద్రరాజు, బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చిరాంప్రసాద్, టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి జ్యోత్స్న, ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండీ రాకేష్, బ్రహ్మం చౌదరి, టీడీపీ నాయకులు మన్నవ సుబ్బారావు, మహిళ నాయకురాలు వందనాదేవి, టీడీపీ సీనియర్ నాయకులు ఏవి రమణ, హసన్ బాష, రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్.పి.సాహెబ్, మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్ర తదితరులు పాల్గొని ఘన నివాళులు అర్పించారు.

## ఎన్టీఆర్ ఆశయాల కోసం కృషి చేయాలి

### దుగ్గిరాల ఎంపీపీ.షేక్ జబీనా



**దుగ్గిరాల, మేజర్ న్యూస్**

తెలుగుజాతి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి నందమూరి తారక రామారావు అని దుగ్గిరాల ఎంపిపి షేక్ జబీనా అన్నారు. శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా చిలువూరు గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల లు వేసి ఘనంగా నివాళులర్పించారు. తదనంతరం మాట్లాడుతూ తెలుగుజాతి గర్వించే విధంగా మన గలాన్ని ఢిల్లీలో వినిపించారని ఎంపీపీ అన్నారు. నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ ఆశయాల కోసం అందరం కలిసికట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి చిలువూరు మాణిక్యం, ఎంపీటీసీ మరియ రోజమ్మ మాజీ , జెడ్పిటిసి. యడ్ల వెంకటరావు ,మాజీ గ్రామ సర్పంచి. యే ళ్ల జయలక్ష్మి ,తోటకూర సీతారామయ్య ,నిజాముద్దీన్, షేక్ సాదిక్ తదితరులు పాల్గొని పూలమాల లువేసి నివాళులర్పించారు. తదనంతరం మిఠాయిలను పంచారు .ఈ కార్యక్రమంలో శేషగిరి ,నిజాముద్దీన్ జలాలుద్దీన్ తో పాటు పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రీడా ప్రాంగణంలో ఆధునిక వసతుల కల్పన



(మొదటి పేజీ తరువాయి)

సౌకర్యాలను ఏర్పాటు చేసిన ధూళిపాళ్ల సుధాకర్‌కి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు. తెలిపారు ఆలపాటి రాజేంద్రప్రసాద్ తొలిసారి ఈ స్కూల్ అభివృద్ధి నిమిత్తం నిధులు కేటాయింపజేసి, శంకు స్థాపన చేశారు. కర్మ సిద్ధాంతం ప్రకారమో ఏమో గానీ తిరిగి ఆయనే ఈ భవన ప్రారంభంలో పాల్గొన్నారు. విద్యార్థులు గాని, ఉపాధ్యాయులు గాని ఒకసారి ఆలోచించండి. ఇలాంటి భవనాలు, సౌకర్యాలు ఏర్పాటు చేయాలంటే ఎంత కష్టపడితే సాధ్యమవుతుందో ఆలోచించి మంచి నాయకులను ఎన్నుకోండి. నేడు విద్యావంతులు, మంచివాళ్లు, మేధావులు, వ్యాపారులు, రాజకీయాల్లో కొనసాగుతున్నారంటే అందుకు ప్రధాన కారణం చదువు. ఎవరికైనా ఒక క్యారెక్టర్ అనేది చాలా ప్రధానం. పాడైపోయిన పాత్రలో పాలు పోసినా విరిగిపోతాయి. అలాగే సరైన ఆలోచన లేని ప్రయాణం వృథా అవుతుంది.వేల కోట్లు ఆస్తులు ఉన్నా సరే ఇలాంటి సమాజ సేవ చేసినప్పుడే ఆత్మసంతృప్తి కలుగుతుంది. సుధాకర్ లాంటి వాళ్ళు ఈ కోవకు. చెందిన వాళ్లే. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని మరికొందరు ఎన్నారైలు ముందుకు వచ్చి సమాజ సేవలో ముందడుగు వేయాలని ఆహ్వానిస్తున్నాం.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, టిడిపి నాయకులు కృష్ణ గంపా, డబుల్ హార్స్ సంస్థ అధినేత శ్యాంప్రసాద్, వి.యస్.ఆర్, ఎన్.వి.ఆర్ కాలేజీ చైర్మన్ నన్నపనేని సుధాకర్, గ్రామ సర్పంచ్ ధూళిపాళ్ల వెంకట నాగ పవన్ కుమార్, "మేము సైతం" ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత.శుభ్రత ప్రజల జీవన విధానం కావాలి

(మొదటి పేజీ తరువాయి)

సాకారం కావాలి.

### చెత్త నుంచి సంపద సృష్టి

చెత్తను వేరు చేయడం ద్వారా, దాన్ని మళ్లీ పునర్వియోగం కోసం ఉపయోగించడం ద్వారా చెత్త నుంచి సంపదను సృష్టించవచ్చు. చెత్తే కదా.. దానిని ఏం చేస్తాం అనే భావన కాకుండా, పునర్వినియోగానికి పనికొచ్చే చెత్తను ఇంట్లోనే వేరు చేయాలి. చెత్త నుంచి సంపదను సృష్టించాలి. అలాగే చెత్త ద్వారా విద్యుత్ ప్లాంటు నిర్వహణ, వర్మీ కంపోస్టును తయారు చేసేందుకు సైతం స్థానిక పరిస్థితులను ఆధారంగా చేసుకొని స్థానిక సంస్థలు ప్రణాళిక రూపొందించుకోవాలి. ఇంట్లోనే చెత్తను వేరు చేయడం, నిర్మూలించే కార్యక్రమం జరిగినపుడే చెత్త ఉత్పత్తి తగ్గుతుంది. ప్రజల్ని నిత్యం జాగురూకుల్ని చేయడం, చైతన్యం తీసుకురావడం దీనిలో ప్రధానమైన భాగం. ఇందుకోసం అధికారులు పూర్తి స్థాయి కార్యక్రమాన్ని రూపొందించాలి. ఇటీవల జరిగిన కేబినెట్ లో స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమం ప్రతి నెలా మూడో శనివారం చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించిన నేపథ్యంలో ఈ కార్యక్రమం నిరంతరాయంగా జరుగుతుంది. ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్వహించాలి. ప్రజల్ని సైతం ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలి.

### బయో వ్యర్థాల నిర్వహణపై దృష్టి

ఆస్పత్రుల నుంచి వచ్చే బయో వ్యర్థాల నిర్వహణపై పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులతో ఒకసారి మాట్లాడి వాటి నిర్వహణపై దృష్టిపెడతాం. కచ్చితంగా బయో వ్యర్థాలను నిర్వహణ అనేది స్వచ్ఛతలో కీలకమైంది. దీనిపై స్వచ్ఛంద సంస్థల సహాయంతోపాటు, ప్రత్యేక ప్రణాళికతో వీటి నిర్వహణను చేపడతాం. వీటి వల్ల కాలుష్యం ఎక్కువ కావడంతోపాటు, మానవ ఆరోగ్యానికి మంచిది కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలి.

ఆస్పత్రుల్లోనే ట్రీట్మెంట్ ప్లాంట్లు ఏర్పాటు కూడా వీటి నిర్వహణకు అవసరం. దాన్ని కూడా పరిగణనలోకి తీసుకొని బయో వ్యర్థాల నిర్వహణపై దృష్టి సారిస్తాం. క్లాప్ సిబ్బందికి వేతనాల విషయం కూడా నా దృష్టికి వచ్చింది. దీనిపై కేబినెట్ దృష్టికి తీసుకెళ్లి వారి వేతనాలు పెంచేలా ప్రయత్నం చేస్తాం. ఇటీవల విజయవాడ వరదల సమయంలో ఎంతో కష్టపడి పని చేసి, ప్రజల మన్ననలు అందుకున్న 35 మంది పారిశుధ్య సిబ్బందిని సన్మానించుకోవడం సంతోషంగా ఉంది. పారిశుధ్య సిబ్బంది సేవలు అమూల్యమైనవి. వారిని గౌరవించుకోవడం ప్రజలందరి బాధ్యతగా గుర్తించాలి" అన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్ కుమార్, పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజ, గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ 29 వర్ధంతి సందర్భంగా ఘన నివాళి : అర్పించిన- కందుల

**గుంటూరు, మేజర్ న్యూస్**



విశ్వవిఖ్యాత, ఆంధ్రపదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29 వర్ధంతి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఐక్యవేదిక గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు, అఖిల భారత గౌడ సంఘం గుంటూరు జిల్లా యువత అధ్యక్షుడు, తెనాలి నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ నేత, పెదకాకాని మండలం తెలుగు దేశం పార్టీ నేత కందుల వేణు వర్ధన్ ఘనంగా నిర్వహించారు శనివారం తెనాలి మారిస్ పేట ఆయన నివాసం వద్ద నందమూరి తారక రామా రావు విగ్రహానికి శనివారం పుష్పాంజలి ఘటించారు అనంతరం కందుల వేణు వర్ధన్ మాట్లాడుతూ ఆంధ్రపదేశ్ రాష్ట్ర రాజకీయ చరిత్రలో తెలుగుదేశం పార్టీ అనే కొత్త పార్టీని పెట్టి ఆంధ్రపదేశ్ రాష్ట్ర మంతా సుడిగాలి పర్యటన చేసి 9 నెలల్లోనే పార్టీని అధికారంలోకి తెచ్చిన మొట్టమొదటి వ్యక్తి నందమూరి తారక రామారావు నాలుగు సార్లు ఆంధ్రపదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పని చేశారని ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టి అమలు చేసిన ఘనత నందమూరి తారక రామారావు కే దక్కుతుంది అలాగే తన మంత్రి వర్గంలో అనేక మంది బీసీలకు స్థానం కల్పించి బీసీలకు రాజకీయ చైతన్యం కలిగించి మొట్టమొదటి వ్యక్తి నంద మూరి తారక రామారావు ప్రజలందరి సంక్షేమం కోసం అన్నమాట ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే మద్య నిషేధం కోసం మొట్టమొదటి సంతకం పెట్టి విప్లవాత్మకమైన నిర్ణయం తీసు కున్న ధీరోదాత్తుడు నందమూరి తారక రామారావు ప్రస్తుతం రాజకీయ నాయ కులు ప్రతి ఒక్కరూ నందమూరి తారక రామారావు అడుగుజాడల్లో నడవాల్సి అవసరం ఎంతైనా వుంది అని కందుల వేణు వర్ధన్ కొనియాడారు.

# తెలుగువారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానుభావుడు ఎన్టీఆర్



మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్: తెలుగుదేశం వ్యవస్థాపకులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 29వ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ముందుగా టీడీపీ నాయకులు ఎమ్మెస్సెస్ భవన్‌లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం బస్టాండ్ వద్ద ఉన్న ఎన్టీఆర్, ఎమ్మెస్సెస్ కోటేశ్వరరావు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జోహార్ ఎన్టీఆర్ నినాదంతో మహనీయుడిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావులు మాట్లాడుతూ తెలుగు వారి గుండెలలో చిరస్థాయిగా నిలిచిన మహానుభావుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి, రాష్ట్ర నాయి బ్రహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మున్నంగి శివశేష ✓గిరిరావు, గోవాడ దుర్గారావు, షేక్ రియాజ్ , ఆరుద్ర భూలక్ష్మి, గాదె పిచ్చిరెడ్డి, అన్నం నాగబాబు, వాకా మాధవరావు, షేక్ సుభాని, ఊట్ల దుర్గమల్లేశ్వరి, గుంటీ నాగరాజు, జొన్నాదుల బాలకృష్ణ, గోసాల రాఘవ, రాయపాటి విజయ్, తోట సాంబయ్య, తోట శ్రీనుబాబు, రుద్రు శ్రీనివాసరావు, భోగి కోటేశ్వరరావు, పల్లబోతుల శ్రీను, దిండ్ల సత్యానందం, ఎలమంచిలి పద్మజ, అరిటికాయల జిలానీ తదితరులు పాల్గొన్నారు.

# దుగ్గిరాలలో ఆంధ్ర స్వచ్ఛ దివస్ అవగాహన కార్యక్రమం






**దుగ్గిరాల మేజర్ న్యూస్**

ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని శనివారం తెలుగు దేశం పార్టీ నాయకులు, మండల అధికారులు గ్రామంలోని శివాలయం సెంటర్లో ప్రతిజ్ఞ నిర్వహించారు. స్వచ్ఛతకు ఎంతో ప్రాధాన్యత నివ్వాలని ప్రజల్ని అనునిత్యం స్వచ్ఛతపై దృష్టి పెట్టాలని పాల్గొన్న అధికారులు దేశం పార్టీ నాయకులు అన్నారు. దుగ్గిరాలలో స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వచ్ఛఆంధ్ర స్వచ్ఛ దివస్‌ను పురస్కరించుకుని ఎంపీడీవో ఏ.శ్రీనివాసరావు, ఎంఆర్ఓ సునీత, ఈ ఓపిఆర్డి. జవహర్లాల్ నెహ్రూ, గ్రామ సెక్రెటరీ కే.వివేకా నందతో పాటు పలువురు ప్లే కారులను పట్టుకుని స్వచ్ఛదివస్ ప్రాముఖ్యతను వివరిస్తూ గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. దుగ్గిరాల మండల పరిషత్ కార్యాలయం, ఎంఆర్ఓ కార్యాలయం మీదుగా పోలీస్ స్టేషన్, జంపాల కాంప్లెక్స్ నుండి శివాలయం సెంటర్ వరకు ర్యాలీ కొనసాగింది. అనంతరం శివాల యం సెంటర్ వద్ద మానవహారంగా అధికారులు ప్రతిజ్ఞ నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి బి.ఖుషి భాయ్ ఎంపీడీవో ఏ. శ్రీనివాసరావు తాసిల్దార్ సునీత, ఈ ఓ పి ఆర్ డి . జవహర్లాల్ నెహ్రూ పంచాయతీ కార్యదర్శి కె .వివేకానంద, మండల కోఆర్డినేటర్ ఉన్నం రాజేష్ మండల పార్టీ అధ్యక్షురాలు కేసంనేని శ్రీ అనిత, టిడిపి నాయకులు వెనిగళ్ళ శ్రీ కృష్ణ ప్రసాద్, గూడూరు వెంకటరావు, జంపాల సుబ్బారావు ,వల్లూరు నరసింహారావు, అశోక్ అంగన్వాడి కార్యకర్తలు పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత.. మన బాధ్యత

## ప్రభుత్వ కార్యాలయాల్లో స్వచ్ఛత దివస్ కార్యక్రమాలు..

సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ : చేయిచేయి కలుపుదాం పరిసరాలను పరిశుభ్రంగా సుధామని స్వచ్ఛత మన బాధ్యత అని ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు ప్రతిజ్ఞ చేశారు. ప్రభుత్వ కార్యాలయాలను ప్రధాన వీధులను శుభ్రం చేశారు.ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రతి నెల మూడవ శనివారం ను స్వచ్ఛ ఆంధ్ర –స్వచ్ఛతా దివస్( స్వచ్ఛ భారత్ మిషన్) దినంగా పాటించా లని పిలుపు ఇచ్చిన నేపథ్యంలో నందిగామ గ్రామంలో ఎంపిడిఓ బండి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా గ్రామంలోని ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రజల భాగస్వా మ్యంతో ఈ కార్యక్రమం జరగాలని కోరారు. మంచి ఆలోచనలు, ఆరోగ్యవంతమైన శరీరం, స్వచ్ఛమైన వాతావరణం, ఇంటి దగ్గర , పనిచేసే చోట శుభ్రత లతో మన రాష్ట్రాన్ని స్వర్ణ ఆంధ్రగా, స్వచ్ఛ ఆంధ్రగా తీర్చిదిద్దుకుందామని పిలుపు నిచ్చారు. ప్రతి ఇంటి నుండి 100 శాతం చెత్త సేకరణ జరగాలని, చెత్త ను తడి చెత్త పొడి చెత్తగా వేరు చేయాలని, ఘన వ్యర్థాలను శాస్త్రీయంగా వేరు చేయాలని పేర్కొన్నారు..చెత్త కుప్పలు లేని గ్రామం గా చేయాలని పిలుపు ఇచ్చారు.. అనంతరం గ్రామం లోని చౌత్ర సెంటర్ వద్ద గ్రామం లోని నాయకులు, ప్రజలు తో కలిసి వీధులు శుభ్రం చేశారు.చెత్త కుప్పలను, వ్యర్థాలను ఎత్తి ట్రాక్టర్ లో వేశారు.ఈ కార్యక్రమం లో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఆళ్ళ సాంబయ్య, సర్పంచ్ బి రమాదేవి , గ్రామ టీడీపీ అధ్యక్షుడు తాతినేని సాంబ శివరావు, సచివాలయం సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




### మున్సిపాలిటీ ఆధ్వర్యంలో..

స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ లో భాగంగా ఈరోజు పురపాలక శాఖ ఆధ్వర్యంలో కార్యాలయం నుండి, మున్సిపల్ చైర్ పర్సన్ చల్లంచర్ల లక్ష్మి తులసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్ర మంను ఉద్దేశించి కమిషనర్ షమ్మీ మాట్లా డుతూ మన పట్టనం చెత్త రహిత,నిషేధిత ప్లాస్టిక్ రహిత పట్టణంగా ఉండేలా ప్రజలందరూ కలసి తోడ్పాటు అందించాలన్నారు. ఇదే మన ఏకైక లక్ష్యం,ముందుకు రండి, ఏకంకండి అంటూ పిలుపునిచ్చారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్, టీడీపీ కౌన్సిలర్ మేరీగ్రేస్, శానిటరీ సెక్రటరీలు ఉన్నారు.

# యూపీహెచ్ సీలో "స్వచ్ఛ దివస్



**మంగళగిరి టౌన్, మేజర్ న్యూస్:**

నగరంలోని గణపతి నగర్లోని ఇందిరానగర్ యూపీహెచ్ సీలో స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్" లో భాగంగా హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో శనివారం హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనూష, హెల్త్ సెంటర్ సిబ్బంది శ్రమదానం ద్వారా హెల్త్ సెంటర్ ఆవరణలో చెత్తా, చెదారంను తొలగించి శుభ్రపరచారు. హెల్త్ సెంటర్ సిబ్బందిచే డాక్టర్ అనూష స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించి స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. ఏఎన్ఎంలు, ఆశాలు పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. తాము నివసించే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే అందరూ ఆరోగ్యంగా ఉంటారన్నారు. ప్రతి ఒక్కరు స్వచ్ఛతపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లు, ఆశాలు, హెల్త్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల పాలిట వరం సీఎం సహాయ నిధి

## - టీడీపీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య

**మంగళగిరి టౌన్, మేజర్ న్యూస్:**

అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయనిధి చెక్కులను టీడీపీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య అందజేశారు. శనివారం మంగళగిరి –తాడేపల్లి కార్పోరేషన్ పరిధి యర్రబాలెంలో మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా పలువురు బాధితులకు రూ. 9,31, 442ల సీఎంఆర్ఎఫ్ చెక్కులను జయసత్య అందజేశారు. గ్రామానికి చెందిన భీమవరపు శివకుమారి కు రూ.1,90,716లు , రాజనాల శ్రావణ సంధ్య కు రూ.1,30,151లు, దోనె చంద్రకుమారి కు రూ రూ.1,08,600లు , గడదాసు హరికృష్ణ కు రూ.5, 01,975ల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా జయసత్య మాట్లాడుతూ... అనారోగ్యంతో వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్న వారికి సీఎం సహాయ నిధి ఆర్థిక సహాయం ఎంతో సహాయపడుతుందని అన్నారు. ఎవరైనా పేదవారు అనివార్య పరిస్థితులలో ప్రైవేటు ఆసుపత్రులలో చేరి ఆర్థిక ఇబ్బందులకు గురైతే వారికోసం ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే కార్పొరేట్ కు ధీటుగా వైద్యసేవలు అందిస్తున్నారని, ఈ సేవలను పేదవారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేదరికంతో బాధపడుతూ అనారోగ్యాల భారిన పడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించటం ద్వారా ప్రభుత్వం భరోసాగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఆకుల ఉమామహేశ్వరరావు, నీలం అంకారావు, గడదాసు రంగారావు, కర్నాటి సత్యనారాయణ, యలమంచిలి పద్మజ తదితరులు పాల్గొన్నారు. తొలుత ఎన్టీఆర్ చిత్రపటానికి నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు.



# నటకిరీటి రాజేంద్రప్రసాద్47వ సినిమా రంగ ప్రవేశం క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ మంత్రి వర్యులు కన్నా లక్ష్మీనారాయణ




**నకరికల్లు, మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన నకరికల్లు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మాజీ మంత్రి వర్యులు,సత్తెనపల్లి శాసనసభ సభ్యులు కన్నా లక్ష్మీనారాయణ చేతుల మీదుగా నటకిరీటి రాజేంద్రప్రసాద్ క్యాలెండర్ ఆవిష్కరణ ఘనంగా జరిగినది. ఆయన అభిమాన సంఘం సభ్యులు షేక్ నాగూర్ ఆద్వర్యంలో ఆయన సినిమా ప్రయాణం 47. సంవత్సరాలు సందర్భంగా ఈ క్యాలెండర్ ఆవిష్కరణ జరిగినది.ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ.మాట్లాడుతూ మనసుకు బాధ కలిగినప్పుడు రాజేంద్రప్రసాద్ సినిమా చూస్తే మనసుకు ఊరట కలుగుతుందన్నారు.హాస్యానికి హీరోయిజాన్ని తెచ్చిన మహానటులు రాజేంద్రప్రసాద్ అని ఆయన కొనియాడారు ఆయన సినిమా రంగ ప్రవేశం 47 సంవత్సరాలు అయినా సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి నాగోతు శౌరయ్య, సత్తనపల్లినియోజకవర్గ యువ నాయకులుడాక్టర్! సింగరాజు సాయికృష్ణ,సాగి శ్రీనివాసరావు, పార్టీ మాజీ మండల అధ్యక్షులు డాక్టర్. బుడే,సీనియర్ నాయకులు కరాలపాటి వలి,షేక్ కరిముల్లా,షేక్ ఖాదర్ వలి తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు. తిరుమల శెట్టి వెంకట్రావు. ప్రముఖ అడ్వకేట్ అలీ భాష. అధికార ప్రతినిధి శ్రీహరి జనసేన పార్టీ నాయకులు. బత్తుల శ్రీనివాసరావు. మరియు ఆయన అభిమాన సంఘాలు తదితరులు పాల్గొన్నారు.




# పింఛెను దారుల పత్రాల పరిశీలన

నూజెండ్ల మేజర్ న్యూస్:–జిల్లాకలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని మృత్యుంజయపురం, చింతలచెరువు, జంగాలపల్లి, తలార్లపల్లి, ఉప్పలపాడు,కంభం పాడు రవ్వరం మంచానికే పరిమితమై వివిధ రకాల పింఛన్లు తీసుకుంటున్న లబ్ధిదారుల సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేయడం జరిగిందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పావులూరి ఉమాదేవి అన్నారు. వెరిఫికేషన్ అనంతరం ఉన్నతాధికారులకు రిపోర్ట్ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యులు వరుణ్ కుమార్ అసిస్టెంట్ ప్రొఫెసర్, రోశయ్య అసిస్టెంట్ ప్రొఫెసర్, పుష్పేంద్ర కుమార్, అమిత్ మోహన్ దాస్ డిజిటల్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్స్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ స్ఫూర్తిదాయకమైన పాలనను అందించారు

## జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా



**గుంటూరు మేజర్ న్యూస్:**

దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు స్ఫూర్తిదాయకమైన పాలనను అందించారని ముందు చూపుతో ఆయన చేపట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా పేర్కొన్నారు దివంగత నేత ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా జిల్లా పరిషత్ క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి ముందు చూపుతో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన నాయకుడు అని చెప్పారు ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా మద్యపానం నిషేధం చేసి ఆదర్శంగా నిలిచారని తెలిపారు మహిళలకు ఆస్తి హక్కు కల్పించిన ఘనత ఆయనదే అన్నారు సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళని ఆనాడే ఎన్టీ రామారావు చెప్పారని తెలిపారు పేదవాడికి పట్టెడు అన్నం పెట్టడానికి కిలో రూపాయి బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టారని చెప్పారు పేదలకు ఇళ్ల స్థలాలు చేనేత వస్త్రాలు వృద్ధులు వితంతువులు వికలాంగులకు పెన్షన్ ముందుగా ఆయనే ప్రవేశపెట్టారని కొనియాడారు అటువంటి మహానాయకుడిని నేటి తరం నాయకులు స్ఫూర్తిగా తీసుకోవాలని ఘన నివాళులర్పించారు కార్యక్రమంలో జిల్లా పరిషత్ కార్యాలయ ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు

# ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం

## నగర కమీషనర్ పులి శ్రీనివాసులు





**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**

స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని, ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని నగర కమీషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. శనివారం స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం లో భాగంగా నగరంలోని కలెక్టరేట్ నుండి హిందూ కాలేజీ జంక్షన్ వరకు నిర్వహించిన ర్యాలీని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శానసభ్యులు గల్లా మాధవి, తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు మహమ్మద్ నజీర్‌తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ స్వచ్ఛాంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్నిరాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుంద ని, ఈ కార్యక్రమంలో భాగంగా నగరంలోని కలెక్టరేట్ నుండి హిందూ కాలేజీ జంక్షన్ వరకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులను మరియు ప్రజా ప్రతి నిధులను సమన్వయం చేసుకుంటూ ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. గతంలో కూడా స్వచ్ఛత ఎన్నో కార్యక్రమాలు నిర్వహించుట జరిగిందని, కాని ఈ సారి ప్రతి నెల 3వ శనివారం ఒక థీం ప్రకారం కార్యక్రమాలు నిర్వహించుట రాష్ట్ర ప్రభుత్వం కాలండర్‌ను రూపొందించిన్దన్నారు. సదరు కార్యక్రమాలలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొంటారని తెలియచేశారు. ప్రభుత్వం ఆశించిన విధంగా ఈ కార్యక్రమాలను విజయవంతం చేస్తామని తెలిపారు. ఈ ర్యాలీ కార్యక్రమాలు నగరంలోని 206 సచివాయాల పరిధిలో నిర్వహిస్తున్నామని, సచివాలయాల పరిధిలో స్వచ్ఛత పై క్లీన్లీనెస్ పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియచేశారు. అనంతరం కలెక్టరేట్ నుండి హిందూ కాలేజీ జంక్షన్ వరకు మెగా ర్యాలీ నిర్వహించి, హిందూ కాలేజీ జంక్షన్ వద్ద మానవ హారం నిర్వహించి, స్వచ్ఛత పై ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జిల్లా యస్.పి యస్. సురేష్ కుమార్ ఐ.పి.యస్, నగర పాలక సంస్థ అదనపు కమీషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటి కమీషనర్లు డి. శ్రీనివాసరావు, సి.హెచ్ శ్రీనివాసరావు, టి. వెంకట కృష్ణయ్య, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధికారులు సిబ్బంది, వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# జంగాలపల్లి స్వచ్ఛ పల్లె కార్యక్రమం




**నూజెండ్ల మేజర్ న్యూస్:-**

దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ని తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛఆంధ్ర -స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు మండలంలో అన్ని గ్రామ పంచాయతీలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పావులూరి ఉమాదేవి తెలిపారు. మండలంలోని జంగాలపల్లి గ్రామ సచివాలయం పరిధిలో స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ కంచర్ల సుబ్బరాయ్య ఆద్వర్యంలో స్వచ్ఛఆంధ్ర- స్వచ్ఛదివస్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి షేక్ రబ్బాని మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలతో స్వచ్ఛ భారత్ ప్రతిజ్ఞ చేయించి, అనంతరం మురికి కాలువలు శుభ్రం చేయించడం, చెత్త కుప్పలు తొలగించడం జరిగిందని తెలిపారు. అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు సందీప్ శాండిలియా, చిట్టిబాబు, జానీ భాష హసన్ పేరా, ప్రభాకర్ రావు,నాగూర్ లాలు, ఐటిసి-సెర్ఫ్ సిబ్బంది ఏసోబు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్ - ఎమ్మెల్యే గళ్ళ మాధవి



**గుంటూరు, మేజర్ న్యూస్**

తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్ అని, ఆయన స్వర్గస్తులయి 29 ఏళ్లు అయినా కూడా వాడవాడలా ఆయనను స్మరించుకుంటూ, పెద్దయెత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నాము అంటే ఎన్టీఆర్ వ్యక్తి కాదని, ఆయన ఓ యుగపురుషుడు అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళ మాధవి కొనియాడారు. శనివారం గుంటూరు పశ్చిమ నియోజక వర్గములో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు అన్న ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాలు ఎమ్మెల్యే గళ్ళ మాధవి ఆధ్వర్యంలో పెద్దయెత్తున నిర్వహించారు. భారీగా అన్నదాన కార్యక్రమాలు, సేవాకార్యక్రమాలు మరియు విగ్రహా ఆవిష్కరణలు జరిగాయి. ఎమ్మెల్యే గళ్ళ మాధవి తొలుత తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ చిత్రపటానికి పార్టీ నేతలతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సాయిబాబా రోడ్డు,ముత్యాల రెడ్డి నగర్, గుజ్జనగుండ్ల రోడ్డు, అరండల్ పేట లైబ్రరీ, యస్వీయన్ కాలనీ మెయిన్ రోడ్డు, స్థంబాలగరువు, vip రోడ్డులోని మణి హోటల్ సెంటర్, మిర్చి యార్డు మెయిన్ గేటు, ఎన్జీవో కాలనీలోని విగ్రహాలకు ఎమ్మెల్యే నివాళులు అర్పించారు. అదే విధంగా అమరావతి రోడ్డులోని ప్రశాంతి హాస్పటల్ వద్ద, లక్ష్మీపురంలోని కే.యఫ్.సి వద్ద, మారుతినగర్ లోని ఉమెన్స్ పాలిటెక్నిక్ కళాశాల వద్ద, స్వామి థియేటర్ వద్ద, కంకరగుంట గేట్ వద్ద, నల్లచెరువు 7వ లైన్, శ్రీనివాసరావు పేట 60 అడుగుల రోడ్డు పీర్ల చావిడి వద్ద ఎన్టీఆర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ నేతలు పెద్ద ఎత్తున జోహార్ ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేశారు. పలుచోట్ల విగ్రహావిష్కరణలు గుంటూరు పశ్చిమ నియోజకవర్గములోని 23వ డివిజన్ లోని రిజిస్టర్ ఆఫిస్ (నగరంపాలెం) వద్ద, 20వ డివిజన్ లోని 3బొమ్మల సెంటర్ వద్ద, 44వ డివిజన్ లోని కొరిటిపాడు వద్ద ఎన్టీఆర్ విగ్రహాలను ఎమ్మెల్యే గళ్ళ మాధవి ఆవిష్కరించారు.

# జాతీయ స్థాయిలో సత్తా చాటిన తెనాలి డబుల్ హార్స్ ఫౌండేషన్ క్రీడాకారులు



తెనాలి, మేజర్ న్యూస్

జాతీయ స్థాయి అండర్ 17 బాల బాలికల పోటీలలో తెనాలి డబుల్ హార్స్ ఫౌండేషన్ క్రీడాకారులు సిల్వర్ మెడల్ సాధించి సత్తా చాటారు. ఈ నెల 11 నుండి 17వ తేదీ వరకు తెలంగాణాలోని మహబూబ్ నగర్ లో ఈ పోటీలు జరిగాయి. దాదాపుగా ఎస్ జి ఎఫ్ ఐ అండర్ 17 టోర్నమెంట్లో 30రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలు టోర్నమెంట్లో పాల్గొనగా బాలురు విభాగంలో మొదటి స్థానంలో తెలంగాణ కైవసం చేసుకోగా రెండో స్థానంలో ఆంధ్రప్రదేశ్ నిలిచింది. టీం లో ముఖ్యంగా కీలక పాత్ర పోషించిన కెప్టెన్ తేజ సాయి రెడ్డి, గౌరీ శంకర్, రాజుపాల్ వెంకటేష్, విజయ్ , రాజు, విజిష్ తదితరులు తెనాలి ఫౌండేషన్ ద్వారా స్పాన్సర్ తీసుకుంటూ కోచ్ నాగరాజు శిక్షణలో శిక్షణ తీసుకుంటున్నారు. గెలుపొందిన క్రీడాకారులను తెనాలి డబుల్ హార్స్ ఫౌండేషన్ వారు కోచ్ నాగరాజు జిల్లా అసోసియేషన్ కార్యదర్శి వెంకటేశ్వరరావు తదితరులు అభినందించారు.

## వినుకొండలో రక్తదాన శిబిరం ద్వారా ఎన్టీఆర్‌కు ఘన నివాళులు

### ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా వినుకొండలో లెజెండరీ బ్లడ్ డొనేషన్ డ్రైవ్

### రాష్ట్రం మొత్తం మీద టాప్‌లో నిలిచిన వినుకొండ నియోజకవర్గం

**వినుకొండ, మేజర్ న్యూస్**



స్వర్గీయ ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ తరఫున నిర్వహించిన లెజెండరీ రక్తదాన శిబిరానికి విశేష స్పందన ద్వారా ఘన నివాళులు అర్పించారు ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, వినుకొండ శ్రేణులు, నాయకులు. అందరికీ ఆదర్శంగా చేసిన ఆ వినూత్న ప్రయత్నంలో వినుకొండ నియోజకవర్గాన్ని రాష్ట్రం మొత్తం మీదనే మొదటి స్థానంలో నిలిచింది. శనివారం వినుకొండ పట్టణం గంగినేని ఫంక్షన్‌లో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ బ్లడ్ డొనేషన్ డ్రైవ్‌కు ఉదయం నుంచే అంచనాలకు మించిన రీతిలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్, నందమూరి అభిమానులు, ప్రజలు పెద్దఎత్తున తరలి వచ్చారు. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు సహా శిబిరంలో 518 మంది రక్తదానం చేశారు. ఎన్టీఆర్‌పై తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా రక్తదాతలు అందర్నీ మంత్రి గొట్టిపాటి, చీఫ్ విప్ జీవీ ప్రత్యేకంగా అభినందించారు.తమవంతుగా చేసిన ప్రయత్నానికి వినుకొండ నియోజకవర్గం రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవడం మరింత ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. స్థానిక నాయకులు, కార్యకర్తల కృషి, ప్రజల సహకారంతోనే రక్తదాన శిబిరం ఇంత పెద్దఎత్తున విజయం సాధించిందని తెలిపారు.

## టిఎన్ టియుసి ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన

**- గురజాల ఎమ్మెల్యే యరపతినేని**

**పిడుగురాళ్ళ, మేజర్ న్యూస్:**



పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం రోజున గురజాల శాసనసభ్యులు యరపతి నేని శ్రీనివాసరావు చేతులమీదుగా పిడుగురాళ్ల పట్టణ టి.ఎన్.టి.యు.సి కార్యవర్గం వారి ఆధ్వర్యంలో టి.ఎన్.టి.యు.సి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు తో పాటు పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ ఉన్నం నాగ మల్లికార్జునరావు, పిడుగురాళ్ల పట్టణ పార్టీ అధ్యక్షులు పాండురంగ శ్రీను, జడ్పిటిసి జంగా వెంకట కోటయ్య, పల్నాడు జిల్లా మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ అమీర్ అలీ, జనసేన జిల్లా నాయకులు దూదేకుల ఖాసీం సైదా, క్లస్టర్ ఇంచార్జ్ పిల్లి చెన్నారావు, టిఎన్టియుసి కార్యవర్గ పట్టణ అధ్యక్షులు యరగాని లడ్డు (వెంకట్) , ప్రధాన కార్యదర్శి నలబోతు గాలయ్య, ఉపాధ్యక్షులు జనతా గ్యారేజ్ సైదా, జిల్లా టిఎన్టియుసి నాయకులు వట్టిగుంట వీర రాఘవులు, పిడుగురాళ్ల పట్టణ మాజీ తెలుగు యువత యరగాని హనుమంతరావు గౌడ్, జిల్లా బీసీ నాయకులు యడవల్లి కొండలు, మీడియా కోఆర్డినేటర్ షేక్ మున్నా, సీఎం షేక్ సుభాని, షేక్ సైదా, దాసరి నాగరాజు గౌడ్, ఆర్టిఏ సైదా, మల్ల వెంకట్, కంభం పాటి సూర్య, షేక్ జాన్ సైద, నాగరాజు, షేక్ బుజ్జి, త్రినాథ్ నాగులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికీ సామాజిక బాధ్యత వుండాలి : ఎంపిడిఓ హేమలత

**యడ్లపాడు, మేజర్ న్యూస్:**



పౌరులందరికీ సామాజిక బాధ్యత వుండాలి అని, అప్పుడే స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యం నెరవేరుతుందని ఎంపిడిఓ హేమలత తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర... స్వచ్ఛ దివస్ కార్యక్రమం ప్రతినెలా మూడో శనివారం నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, స్వచ్ఛత...శుభ్రత అనేవి అందరి జీవితాల్లో భాగం కావాలన్నదే కార్యక్రమం యొక్క సదుద్దేశమని ఆమె తెలిపారు. శనివారం మండలకేంద్రమైన యడ్లపాడు లో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ఆమె లాంఛనంగా ప్రారంభించి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఆరోగ్యమే మహాభాగ్యమనే వాస్తవాన్ని ప్రజలంతా గ్రహించాలని, దానిలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ ఇంటి మాదిరే పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె సూచించారు. చుట్టూ ఉండే వాతావరణం బాగుంటేనే అందరి ఆరోగ్యం.. ఆలోచనలు బాగుంటాయనే వాస్తవాన్నిప్రజలు గుర్తించాలన్నారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆమె స్వయంగా చీపురుపట్టి రోడ్లను శుభ్రం చేశారు. అధికారులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో క్షేత్రస్థాయిలో క్రియాశీలకంగా వ్యవహరించాలని చెప్పారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఆశా కార్యకర్తలు, ఉపాధి హామీ పథకం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చెత్తనుండి సంపద సృష్టించుటకు అందరూ సహకరించాలి





### జిందాల్ వెస్ట్ టు ఎనర్జి ప్లాంట్ ను పరిశీలించిన సీనియర్ సిటిజన్స్

### బస్సులో ప్రయాణించిన నగర కమీషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**

నగరాభివృద్ధిలో స్వచ్ఛత కార్యక్రమాల్లో సీనియర్ సిటిజన్స్ భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, చెత్తనుండి సంపద సృష్టించుటకు వీరి సహకారం ఎంతో ముఖ్యమని నగర కమీషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. శనివారం స్వచ్ఛాంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా సీనియర్ సిటిజన్స్ ను నాయుడు పేట లోని నగర పాలక సంస్థ లెగసి వెస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ ఎక్స్పోజర్ విజిట్ చేయించి వ్యర్థాల నుండి పవర్ ను తయారు విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో తొలుత నగర పాలక సంస్థ నుండి సీనియర్ సిటిజన్స్ కొరకు ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సు లో వారితో పాటు కలిసి కమీషనర్ ప్రయాణించారు. తొలుతగా నాయుడు పేటలోని లెగసి వెస్ట్ బయో రెమిడియేషన్ ను పరిశీలించారు. లెగసి వ్యర్థాల సాంకేతిక ప్రక్రియను సీనియర్ సిటిజన్స్ కు వివరించారు. అనంతరం జిందాల్ వెస్ట్ టు ఎనర్జి ప్లాంట్ ను పరిశీలించి సంస్థ ప్రతినిధులతో కలిసి ప్లాంట్ లోని ట్రిప్పింగ్ ఫ్లోర్, గ్రాప్ కంట్రోల్ రూమ్, బాయిలర్ 25 మీటర్, నెస్ట్ ట్రిప్పింగ్ ఫ్లోర్, బాయిలర్ 8 మీటర్, ఇన్సరేటర్, డిసిఎస్ కంట్రోల్ రూమ్, టిజి హాల్ లను పరిశీలించారు. జిందాల్ సాంకేతిక నిపుణులు ప్లాంట్ ప్రారంభమైన నాటి నుండి ప్రతి రోజు ప్లాంట్ కు వచ్చే చెత్త నుండి విద్యుత్ ఉత్పత్తి వరకు పూర్తి సమాచారాన్ని విభాగాల వారీగా వారికి వివరించారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛత పై ప్రతి నెల ఒక అంశాన్ని తీసుకొని, ఆ అంశానికి అనుగుణంగా ఉండేలా అన్ని ప్రభుత్వ శాఖలను, ప్రజలను భాగస్వాములను చేస్తూ స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించుట ద్వారా స్వచ్ఛత పై అవగాహన కలిగించుట ద్వారా నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుటకు ఆస్కారం ఉంటుందన్నారు. అనంతరం స్వచ్ఛాంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణకు మొక్కలను నాటారు. సదరు కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్, నగర పాలక సంస్థ యస్.ఈ నాగ మల్లేశ్వర రావు, సి.యం.హెచ్ ఓ డాక్టర్ అమృత, యం.హెచ్.ఓ డాక్టర్ రవిబాబు, బయాలజిస్ట్ మధుసూదన రావు, ఈ.ఈలు కోటేశ్వర రావు, సుందర రామి రెడ్డి, వివిధ విభాగాల అధికారులు,సిబ్బంది, జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్మెంట్ గుంటూరు లిమిటెడ్ ఎ.పి ఆపరేషన్స్ ప్రెసిడెంట్ యం.వి చారి, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌కు నివాళులర్పించిన మన్నవ



**గుంటూరు , మేజర్ న్యూస్**

స్వర్గీయ నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి సందర్భంగా గుంటూరు జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు చుక్కపల్లి రమేష్ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా కోర్ట్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని స్వర్గీయ నందమూరి తారకరామారావు చిత్రపటానికి శనివారం పూలమాల వేసి నివాళులర్పించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహన కృష్ణ ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు కనకమేడల రవీంద్ర కుమార్ తాడికొండ నియోజకవర్గ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్, జిల్లా కోర్టు న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌కు నివాళులర్పించిన సీనియర్ నాయకులు



**పిడుగురాళ్ళ, మేజర్ న్యూస్:**

పిడుగురాళ్ల పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ అన్న నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు, జడ్పిటిసి జంగా వెంకట కోటయ్య, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ వున్నం నాగ మల్లికార్జునరావు, పూలమాలలు వేసి ఆ మహనీయునికి ఘనంగా నివాళులర్పించటం జరిగింది. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల పట్టణ, మండలంలోని రాష్ట్ర, పార్లమెంట్, నియోజకవర్గం, మండల, గ్రామ, వార్డ్ వివిధ స్థాయిల్లో వున్న కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, అభిమానులు పాల్గొనడం జరిగింది.

## నేత్రదానం చేసిన మహిళా సంఘం నాయకురాలు

**ముప్పాళ్ళ, మేజర్ న్యూస్ :**



మండల పరిధిలోని బొల్లవరం గ్రామములో మహిళ సంఘం నాయకురాలు కళ్లం మునెమ్మ మరణించాక కళ్లు దానం చేసిందని సిపిఎం నాయకులు వివరించారు. గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15 సం క్రితమే పశ్చిమ బెంగాల్ ముఖ్య మంత్రి జ్యోతి బాసు అవయదానం చేశారన్నారు. అదే స్ఫూర్తి తో మునిమ్మ, వారి కుటుంబ సభ్యులు గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి కెళ్లి భార్యాభర్తలు అవయవదానం చేస్తామని ఫారం పూర్తి చేశారన్నారు. ఇద్దరు కుమార్తెలు కూడా ఒప్పించారని వివరించారు.కర్మకాండలు చెయ్యవద్దని, దిన వారాలు చెయ్యవద్దని ఆదర్శ తల్లిదండ్రులు పిల్ల వివరించారని వారు తెలిపారు. నేత్రదానం వలన మనం మరణించినా కూడా మరో జీవికి కంటి చూపు లభిస్తుందని నేత్రదానం అందరూ చేయాల్సిన అవసరం ఉందని వారి వివరించారు.

# తెలుగు జాతి హృదయాలలో ఎన్‌టీఆర్ చిరస్థాయిగా నిలుస్తారు




**▸▸ విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య ▸▸ విజ్ఞాన్స్ వర్సిటీలో ఎన్‌టీఆర్‌కు ఘన నివాళి**

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

తెలుగు జాతి హృదయాలలో ఎన్‌టీఆర్ ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచే ఉంటారని విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఎన్‌టీఆర్ లైబ్రరీ డిపార్ట్ మెంట్ ఆధ్వర్యంలో ఎన్‌టీఆర్ 29వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ సంక్షేమ కార్యక్రమాలు, మహిళలకు సమాన అవకాశాలు, విద్య, ఆరోగ్యం వంటి రంగాలలో ఆయన ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని కొనియాడారు. ఎన్టీఆర్ గారు తెలుగు సినీ పరిశ్రమలో ఒక గొప్ప నటుడిగా ప్రతి పాత్రలో జీవం పోసి, ప్రేక్షకుల మనసు గెలుచుకున్నారన్నారు. ప్రజలతో కూడా ఆయనకున్న అనుబంధం ప్రత్యేకమని, అందరూ ప్రేమించే నాయకుడిగా ఎదిగారని వెల్లడించారు. తన రాజకీయ జీవితం ప్రారంభించిన తర్వాత ఎన్టీఆర్ గారు ప్రజల సమస్యలు అర్థం చేసుకుని సమర్థ నాయకుడిగా నిలిచారన్నారు. ఆయన నిరంతరం కృషి చేస్తూ తనను తాను అభివృద్ధి చేసుకోవడం ద్వారా మరెందరికో ప్రేరణగా నిలిచారన్నారు. సినిమాల ద్వారా సామాజిక సందేశాలు అందిస్తూ ప్రజల మధ్య చైతన్యం కలిగించారని, తెలుగు భాషను, సంస్కృతిని ప్రపంచానికి పరిచయం చేయడంలో ఎన్టీఆర్ గారి పాత్ర, కృషి అపారమైనదన్నారు. ఎంతటి స్థాయికి చేరుకున్నా.. తనలో వినయాన్ని, వినమ్రతను ఎప్పుడూ కోల్పోలేదని, తన వ్యక్తిగత జీవితంలో, రాజకీయాల్లో, ప్రజలకు సేవ చేసే దృక్పథం ఆయనను ప్రత్యేక వ్యక్తిగా నిలబెట్టిందన్నారు. తన జీవితం, కృషి మరియు విజయాలు ఎందరికో స్ఫూర్తిని నింపుతాయ న్నారు. ఆయనకు నివాళిగా విజ్ఞాన్స్ యూనివర్సిటీలో లైబ్రరీకు ఎన్‌టీఆర్ పేరునే పెట్టామన్నారు. లైబ్రరీలో దాదాపు రూ.10 కోట్లు విలువ చేసే పుస్తకాలను ఏర్పాటు చేసి విద్యార్థులకు నిరంతరం అందుబాటులో ఉంచామన్నారు. ఆయన నేడు మన మధ్య లేనప్పటికీ వారు చేసిన కృషి, ప్రజలకు ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరువలేమన్నారు. అనంతరం ఎన్‌టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని నిర్వహించిన పోటీలలో సత్తాచాటిన విద్యార్థులకు పుస్తకాలను అందజేసారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.
శు... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

## జవహర్ నవోదయ ఎగ్జామ్ కు హాజరైన 392 విద్యార్థిని, విద్యార్థులు హాజరు.

పిడుగురాళ్ల, మేజర్ న్యూస్: పిడుగురాళ్ల పట్టణంలో మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో ఈరోజు జవహర్ నవోదయ ఎగ్జామ్స్ నిర్వహించారు. పిడుగురాళ్ల పట్టణంలో 452 మందికి కేటాయిం చారని హెడ్ మాస్టర్ ఎల్.ధనలక్ష్మి తెలిపారు. అందులో 392 మంది ఎగ్జామ్‌కు హాజరయ్యారని. 392 మందిలో బాయ్స్ 198 మంది ఉన్నట్లు. గర్ల్స్ 194 మంది ఉన్నట్లు. మొత్తం 392 మంది. పరీక్షకు హాజరు అయినారని యల్.ధనలక్ష్మి తెలిపారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్య
అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో
సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం "నేటి దినపత్రిక సూర్య" చేపట్టింది,
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో
"నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని
నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాలలో
ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులకు నియమించుకోవదలిచాము. కావలెను.
ఆసక్తిగల వారు ఈ క్రింది మండలాలకు ఈ నెల 31వ తేదీలోగా ఇంటర్వ్యూకి
ఈ క్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.
1.తాడికొండ, 2. తుళ్ళూరు, 3. మేడికొండూరు, 4. ఫిరంగిపురం,
5. ప్రత్తిపాడు, 6. పెదనందిపాడు, 7. కాకుమాను,
8.వట్టిచెరుకూరు, 9.అమరావతి, 10.గుంటూరు రూరల్,
11.గుంటూరు జిల్లాపరిషత్, 12. దాచేపల్లి,
13. బొల్లాపల్లి, 14. పెదకూరపాడు, 15. పొన్నూరు
పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777
జిల్లా ఇన్‌చార్జిలు : జి.శ్రీనివాసరావు సెల్ : 9959426987 ఆర్.డి.నాయక్ సెల్ : 8897455466
ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ కార్యాలయం, 9/1, అరండల్‌పేట, గుంటూరు.

నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు
సంక్రాంతి శుభాకాంక్షలు..
నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును.
మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.
పి. బాలు (చిన కొండయ్య) — బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777
జి.శ్రీనివాసరావు — గుంటూరు జిల్లా ఇన్‌చార్జి సెల్ : 9959426987
ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) — స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466
జి.హిరన్మాయి(కన్నల్) — నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి జిల్లా క్రైమ్ రిపోర్టర్
శేషగిరి రాజు — మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 8341408201
వై.ఏసుబాబు — గురజాల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 9701250872
బి.పూర్ణచంద్రరావు — సత్తెనపల్లి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9866246951
చెవుల రంగారావు — మెడికల్ రిపోర్టర్, గుంటూరు సెల్ : 9490544635
యం.కృష్ణ — మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9393309149
వి.రవికుమార్ — తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 99083 38200
డి. చైతన్య — వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9381968453
వి.లూథర్ — నరసరావుపేట రిపోర్టర్ సెల్ : 7799382078
జి.ఏలియా — ముప్పాళ్ళ రిపోర్టర్ సెల్ : 9392231959
బి.సాంబశివరావు — రాజుపాలెం రిపోర్టర్ సెల్ : 9949382676
రమేష్ — దుగ్గిరాల రిపోర్టర్ సెల్ : 9866782780
ఎస్.వెంకటేశ్వర్లు — పెదకాకాని రిపోర్టర్ సెల్ : 9948175840
కె.నాగరాజు — రిపోర్టర్, గుంటూరు సెల్ : 7799881000
డి.రమేష్ — ఈపూరు రిపోర్టర్ సెల్ : 9110734898
పి.లక్ష్మీనారాయణ — నూజెండ్ల రిపోర్టర్ సెల్ : 9666474953
ఎస్.కె. రవూఫ్ — శావల్యాపురం రిపోర్టర్ సెల్ : 7989434737
అక్కిరెడ్డి — నరసరావుపేట మెడికల్ రిపోర్టర్ సెల్ : 9849134987
బి.గురవయ్య — వినుకొండ క్రైం రిపోర్టర్ సెల్ : 9908340426
వి.లక్ష్మీనారాయణ — రెంటచింతల రిపోర్టర్ సెల్ : 8500079075
పి.వెంకటేశ్వర్లు — దుర్గి రిపోర్టర్ సెల్ : 8185815858
టి.శ్రీకాంత్ — వెల్దుర్తి రిపోర్టర్ సెల్ : 9912818723
పి.మణికంఠ — మాచర్లటౌన్ రిపోర్టర్ సెల్ : 7013169885
ఎస్.డి.మహబూబ్ — మాచర్ల క్రైం రిపోర్టర్ సెల్ : 9989124898
ఎం.కోటేశ్వరరావు — మాచవరం రిపోర్టర్ సెల్ : 6303775169
డి.మల్లికార్జునరావు — యడ్లపాడు రిపోర్టర్ సెల్ : 8309237441
రమేష్ — క్రోసూరు రిపోర్టర్ సెల్ : 9493148828
రాజ్‌కుమార్ — పిడుగురాళ్ళటౌన్ రిపోర్టర్ సెల్ : 9160218268
షేక్ నాగూర్ — నకరికల్లు రిపోర్టర్ సెల్ : 98489 26300
పి.ఆనంద్ — వినుకొండ రూరల్ రిపోర్టర్ సెల్ : 8125125239
నాగరాజు — మంగళగిరి టౌన్ రిపోర్టర్ సెల్ : 9032258913
రమేష్ — నరసరావుపేట రూరల్ రిపోర్టర్ సెల్ : 7075942600
"నేటి దినపత్రిక సూర్య" ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు.

## పేరూరుపాడు లో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

**బొల్లాపల్లి, మేజర్ న్యూస్**

బొల్లాపల్లి మండలం పేరూరుపాడు గ్రామంలో అన్న నందమూరి తారకరామారావు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కాసరగడ్డ గోవిందరాజులు పోక.శ్రీనివాసరావు,యూనిట్ ఇంచార్జ్ గంగనేని రమణయ్య సాగునీటి సంఘం అధ్యక్షులు గుర్రం నరసింహారావు బొల్లాపల్లి మండల మాజీ తెలుగు యువత అధ్యక్షులు బొప్పూడి శ్రీనివాస్,యువ నాయకులు గరికపాటి శరత్ బాబు మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు రాచపల్లి ఏడుకొండలు 38వ బూత్ కన్వీనర్ పిట్టల చిన్న గోవిందు తదితరులు పాల్గొన్నారు, 75 కేజీల పులిహోరన్ని పోక శ్రీనివాసరావు చేతుల మీదుగా అందించడం జరిగినది

## పట్టణంలో బస్ షెల్టర్ ని ప్రారంభించిన-ఎమ్మెల్యే యరపతినేని

**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్**

పిడుగురాళ్ల పట్టణంలో గుంటూరు బస్టాండ్ వద్ద తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ అన్న నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు, జడ్పిటిసి జంగా వెంకట కోటయ్య , తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ వున్నం నాగ మల్లిఖార్జునరావు, పూలమాలలు వేసి ఆ మహనీయునికి ఘనంగా నివాళు లర్పించటం జరిగింది. అనంతరం స్వర్గీయ దాచినేని ఆంజనేయులు మాస్టారు జ్ఞాపకార్థం నిర్మించిన బస్ షెల్టర్ ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల పట్టణ, మండలంలోని రాష్ట్ర, పార్లమెంట్, నియోజకవర్గం, మండల, గ్రామ, వార్డుల్లో వివిధ స్థాయిల్లో వున్న కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, అభిమానులు పాల్గొనడం జరిగింది.

## స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ అమలుకు ప్రతి ఒక్కరు సహకరించాలి



**తెనాలి, మేజర్ న్యూస్**

స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ అమలుకు ప్రతి ఒక్కరు సహకరించాలని మునిసిపల్ చైర్ పర్సన్ రాధిక పేర్కొన్నారు. శనివారం పట్టణంలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చినరావురులోని సత్యనారాయణ లేక్ పార్క్ వద్ద మున్సిపాలిటీ చైర్మెన్ రాధిక, పలువురు కౌన్సిలర్లు స్వచ్ఛ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మెన్ రాధిక మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతకు అందరి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. స్వచ్ఛ ఆంధ్రకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆమె వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బి శేషన్న, అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీపతి, మున్సిపల్ వైస్ చైర్మెన్ మాలేపాటి హరి, మాజీ వైస్ చైర్మెన్ గుంటూరు కోటేశ్వరరావు, మున్సిపల్ ప్రజారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ హెలెన్ నిర్మల, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లాలో వు ల్లాస్ శిక్షణ సమావేశం




**నరసరావుపేట, మేజర్ న్యూస్**

పల్నాడు జిల్లా స్థాయి ఉల్లాస్ శిక్షణా సమావేశం లో జిల్లా గ్రామీణాభివృధి శాఖ పథక సంచాలకులు బాలునాయక్ మాట్లాడుతూ జిల్లాలోని గ్రామప్రాంతాలలో చదువు రాని స్వయం సహాయక సంఘ సభ్యులు, ఇతరులు, ఈ ఉల్లాస్ శిక్షణా కార్యక్రమంలో తమ పేర్లను నమోదు చేసుకొని అక్షరాస్యత కేద్రమునకు వెళ్లి చదువు నేర్చుకొని సాధికారత సాధించుటకు నిరక్షరాస్యులు తమవంతు సహకారాన్ని అందించవలసినదిగా కోరుచున్నాని తెలియచేసారు ఈకార్యక్రమంలో వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ జగన్మోహనరావు, నోడల్ అధికారి మల్లిఖార్జునరావు, సూపర్వైజర్స్ శిరీష, రవి, గోవర్ధన్, నాగేశ్వరావు, జిల్లా సమాఖ్య ప్రతినిధి డిపిఎమ్ హనుమా నాయక్, ఎపిఎమ్ లు పాల్గొన్నారు..

## "విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఇక లేనట్లే..

### బిజెపి రాష్ట్ర పబ్లిసిటీ అండ్ లిటరేచర్ కన్వీనర్ పాలపాటి రవికుమార్

**గుంటూరు మేజర్ న్యూస్ :**



ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం సంక్రాంతి పండుగ సందర్భంగా తీపికబురు అందచేసింది ఏపీ అభివృద్ధికి కట్టుబడి ఉంటామని ఇటీవల కేంద్రం ప్రకటించిన విధంగానే ప్రధాని నరేంద్రమోడీ ఆంధ్రప్రదేశ్ ఆర్థిక ప్యాకేజీ లో భాగంగా వైజాగ్ స్టీల్ ప్లాంట్ కు 11,440 కోట్లు రివైవల్ ప్యాకేజీను ప్రకటించి వేలమంది కార్మికుల గుండెల్లో ఉన్న ఆందోళనలను తొలగించి వారిలోని అపోహలను పోగొడుతూ కేంద్రప్రభుత్వం విశాఖ ఉక్కు ఫ్యాక్టరీకి శుభవార్త చెప్పింది. నష్టాలను అదిగమించి ప్లాంట్ పూర్తిస్థాయి ఉత్పాదనతో లాభాల బాట పట్టేందుకు రివైవల్ ప్యాకేజీని ప్రకటించింది అని తెలిపారు ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆత్మ త్యాగాలతో సాధించుకున్న ఆత్మగౌరవమని ఆత్మ నిర్భరత్ భారత్ లో భాగంగా ఉక్కు రంగానికి ఉన్న ప్రాముఖ్యతను పటిష్టం చేయుటకు ప్రత్యేక ప్యాకేజీని ఆమోదించి స్టీల్ ప్లాంట్ కు ప్లాంట్ లోని వేల కార్మికుల అండగా నిలబడిన ప్రధాని నరేంద్రమోడీకి కేంద్ర మంత్రులు కుమారస్వామి భూపతి రాజు శ్రీనివాసవర్మకి బిజెపి రాష్ట్ర అధ్యక్షు రాలు దగ్గుబాటి పురందేశ్వరికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని పాలపాటి రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పట్ల ఎన్డీఏ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇదే నిదర్శనమని పేర్కొన్నారు హర్షం వ్యక్తం చేసిన వారిలో బిజెపి నాయకులు వెలగలేటి గంగాధర్ ఈదర శ్రీనివాసరెడ్డి, చెరుకూరి తిరుపతిరావు, చరక కుమార్ గౌడ్, కొక్కెర శ్రీనివాస్ యాదవ్, పాండురంగ విట్టల్, ఈమని మాధవరెడ్డి, తాడువాయి రామకృష్ణ, జితేంద్ర గుప్తా, గుడుగుండ్ల శంకరప్రసాద్, వక్కలగడ్డ తిరుమలరావు, ఆవుల వెంకటేశ్వర రావు, బెహ్రా గాయత్రి తదితరులు హర్షం వ్యక్తం చేశారు.


## కాపు సామాజిక వర్గ ఆత్మీయ సమావేశ ఏర్పాట్లను పరిశీలించిన తిరుమల శెట్టి



**మంగళగిరి టౌన్, మేజర్ న్యూస్:**

కాపు రాక్స్ ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీన మంగళగిరి- తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి ఆత్మకూరు హ్యాపీ రిసార్ట్స్ నందు కాపు, తెలగ, బలిజ, తూర్పు కాపు, మున్నూరు కాపు కుటుంబ సభ్యుల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఈ సమావేశ ఏర్పాట్లను శనివారం జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ నాయకులు తిరుమల శెట్టి కొండలరావు కాపు రాక్స్ అడ్మిన్స్, సభ్యులతో కలిసి పరిశీలించారు. కాపు సామాజిక వర్గ కుటుంబ సభ్యులందరూ ఆత్మీయ సమావేశానికి హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో కాపురాక్స్ కృష్ణాజిల్లా అడ్మిన్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**మంగళగిరిటౌన్, మేజర్ న్యూస్ :**

ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను శనివారం టీడీపీ నాయకులు బాధితుల ఇంటికి వెళ్లి అందజేశారు. తాడేపల్లి పట్టణంలోని 4వ వార్డుకు చెందిన మురతోట సుబ్బారావుకు రూ 3,98,800 వేల విలువైన ఎల్?వోసీ చెక్కును అందజేశారు. మంగళగిరి పట్టణంలోని వెజిటెబుల్ మార్కెట్‌కు చెందిన గుడవల్లి ఆనంద్ బాబుకు రూ.1,78,821 వేలు, మంగళగిరి మండలం నీరుకొండ గ్రామానికి చెందిన చావలి హరికుమార్‌కు రూ. 45,000 వేల విలువైన చెక్కులను అందజేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి చెక్కులు రావడానికి కృషి చేసిన మంత్రి నారా లోకేష్?కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, మాజీ కౌన్సిలర్ దామర్ల పద్మజ, టౌన్ కమిటీ సభ్యులు కారంపూడి చిరంజీవి, గ్రామ పార్టీ అధ్యక్షులు నన్నపనేని నాగేశ్వరరావు, టీడీపీ నాయకులు పుల్లారెడ్డి, మండవ గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ దార్శనికుడు తారక రామారావు

### మండల పార్టీ అధ్యక్షులు బత్తుల నాగేశ్వరరావు

**ముప్పాళ్ళ మేజర్ న్యూస్:**

బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత, సముచిత స్థానం కల్పించి న రాజకీయ దార్శనికుడు స్వర్గీయ నందమూరి తారక రామారావని తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల నాగేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని మండలములో జరిగిన పలు కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఇరుకుపాలెం ముప్పాళ్ళ, కుందురువారి పాలెం గ్రామాలలో జరిగిన వర్ధంతి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎన్ టి ఆర్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో



తెలుగుదేశం పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల బాధ్యులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.